

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,3 మే 2025

8 పేజీలు


## ప్రజాస్వామ్యంలో

# రౌడీయిజం సరైంది కాదు



### - జక్కంపూడి

**అనపర్తి,మేజర్‌న్యూస్ :** ప్రజాస్వామ్యంలో రౌడీయిజం చేయడం సరైన విధానం కాదని, రౌడీయిజం ఎల్లకాలం చెల్లదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి పై జరిగిన దాడిని ఖండిస్తున్నామన్నారు. అనపర్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజా మాట్లాడుతూ శాంతికి మారుపేరుగా మంచితనానికి మచ్చుతునకుగా నలుగురికి తనకు చేతనైన సాయంచేస్తూ సౌమ్యంగా గాంధీగారిలాఉండే డాక్టర్ సూర్యనారాయణరెడ్డిని అల్లూరి సీతారామరాజులా స్థానిక ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మారుస్తున్నారని రాజాఅన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక నియోజకవర్గంలో జరుగుతున్న ఒక్కోఘటన ఒక్కొక్క సంఘటనలతో డాక్టర్ సూర్యనారాయణరెడ్డి రోజు రోజుకి రాటు తేలుతున్నారని ఇక ఆయన్ని తట్టుకోవడం స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి వల్ల కాదంని రాజాఅన్నారు. మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్య నారాయణరెడ్డిపై గురువారం రాత్రి దోమాడ గ్రామంలోకూటమి మూకలు దాడికి పాల్పడడానికి యత్నించిన సందర్భంగా డాక్టర్ సత్తి సూర్య నారాయణరెడ్డికి సంఘీభావం తెలపడంతో పాటు,ఈ విషయంపై వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అనుసరించాల్సినకార్యాచరణపై చర్చించేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ నాయకత్వంలో రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ తానేటి వనిత, రాష్ట్ర పార్టీ యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, కొవ్వూరు నియోజకవర్గం వైకాపా ఇన్చార్జ్ తలారి వెంకటరావు, తదితర జిల్లా పార్టీ నాయకులు శుక్రవారం అనపర్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి సూర్యనారాయణ రెడ్డికి ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు.మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్య నారాయణరెడ్డిపై యత్నించిన దాడి ఘటనను వదిలిపెట్టిది లేదని, ఈఘటనను రాష్ట్రస్థాయిలో ప్రతిఘటించడం జరుగుతుందని రాజా అన్నారు.దీనికి ముందుగా మాజీ మంత్రి గోపాలపురం వైకాపా ఇంచార్జ్ డాక్టర్ తానేటి వనిత, కొవ్వూరు నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే తలారి వెంకటరావు అనపర్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రరెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అనపర్తి మండల పార్టీ కన్వీనర్

- తరువాయి 2లో..

## మంత్రి కందుల దుర్గేష్ చొరవతో నేడు మరో 500 టన్నుల ధాన్యం

### కొనుగోలుకు ఏర్పాట్లు..



-పిట్టల వేమరం, కాపవరం, కానూరు అగ్రహారం తదితర గ్రామాల నుండి ధాన్యం సేకరణ
-త్వరలోనే మరిన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలుకు ఆదేశాలు జారీ
-ధాన్యం కొనుగోళ్లు బాధ్యత ప్రభుత్వానిదే..
-రైతులు ఆందోళన చెందవద్దని సూచించిన మంత్రి కందుల దుర్గేష్

**పెరవలి,మేజర్‌న్యూస్ :** వియత్నాం పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలంలో పెరవలిలో రైతులు చేస్తున్న ధర్నా వివరాలు స్థానిక నాయకులను అడిగి తెలుసుకొని వెంటనే వారికి అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు. ఈక్రమంలో పెరవలి చేరుకున్న జిల్లా, మండల స్థాయి అధికారులు అన్నదాతలకు ధాన్యం కొనుగోళ్లపై హామీ ఇచ్చారు.ఈనేపథ్యంలో మే రెండో తేదీ శుక్రవారం పెరవలి మండలంలోని పిట్టల వేమవరం,కాపవరం,కానూరు అగ్రహారం తదితర గ్రామాల్లో మరో 500 టన్నుల ధాన్యం టార్గెట్ పెంచేందుకు మంత్రి దుర్గేష్ చొరవ చూపారు.త్వరితగతిన రైతుల నుండి ధాన్యం సేకరించాలని అధికారులను

- తరువాయి 2లో..

# కిమ్స్‌లో ఘనంగా బ్రహ్మోత్సవాలు



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** కిమ్స్ ప్రాంగణంలో గల శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో దశమ వార్షిక బ్రహ్మోత్సవములుశుక్రవారం ఘనంగా జరిగాయి. పద్మశ్రీ డా.మాడుగుల నాగఫణిశర్మ ఆధ్యాత్మిక ప్రవచనాలతో కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో గల శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవాలయంలో మూడు రోజులపాటు జరుగుచున్న దశమ వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా మొదటి రోజు కార్యక్రమాలు 2వతేదీ శుక్రవారంఉదయం సంకల్పము, విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనముతో ఘనంగా ప్రారంభమయ్యాయి. కె.రవి కిరణ్‌వర్మ,శేషపవిత్ర దంపతులు దీక్షాధారణచేసినతదుపరి స్వామివారిని పెండ్లి కుమారుని, దేవేరులను పెండ్లి కుమార్తెలను చేసి అర్చనలో పాల్గొన్నారు.సాయంత్రం అంకురార్పణ,

- తరువాయి 2లో..

## రాజధాని పున:నిర్మాణంతో

# బావితరాలకు బంగారు భవిష్యత్

- జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

- అమరావతిలో జరిగే ప్రధాని మోది సభకు బయలుదేరిన బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా దూరదృష్టి ఉన్న గొప్ప నాయకుడని, ఒక ప్రత్యేకమైన ప్రణాళికలో భాగంగా రాష్ట్ర రాజధాని అమరావతి భావితరాలకు ఉపయోగపడేలా అన్ని సౌకర్యాలు, ప్రపంచ స్థాయి వసతులతో నిర్మాణం చేస్తున్నారనికాకినాడజిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అమరావతిలో జరిగే అమరావతి పునర్నిర్మాణ ప్రారంభసభకుజగ్గంపేట నియోజకవర్గం నుండి 14 బస్సులలో కార్లలోను 800 మంది బయలుదేరి వెళ్లారు. ఈ బస్సులకు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ చంద్రబాబు గతంలో హైటెక్ సిటీ వంటి నగరాలను అభివృద్ధి చేశారని తద్వారా ఎన్నో వేల కోట్ల టర్నోవర్ జరిగి వేల మందికి ఉద్యోగ, ఉపాధి కలిగిందన్నారు. మాజీ సీఎం జగన్ పెట్టుబడులు పెట్టించేందుకు ఆసక్తి కనబరచలేదని, దీంతో రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయామన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధికి తిరిగి ప్రాణం పోసేలా వ్యవస్థలను పునరుద్ధరించేందుకు లక్ష కోట్ల వ్యయంతో మాస్టర్‌ప్లాన్‌కూటమి ప్రభుత్వం రూపొందించింది అన్నారు. 65వేల ఎకరాల్లో 217 కిలోమీటర్లకు 8 లేన్ వెడల్పు, 52 రోడ్లపై 8వేల కోట్లు పెట్టి రాజధాని అనుసంధాన రహదారులవైపు పరుగులు తీస్తోందన్నారు.రాజధాని అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ అభినందనీయమన్నారు. రాజధానిలో పునర్నిర్మాణ పనులకు రూ.48 వేల కోట్ల వ్యయంతో ప్రణాళికలు రూపొందించారని తెలిపారు. ప్రాథమికంగా, మొదటి దశలో 15వేలకోట్ల నిధులు మంజూరు కాగా జాతీయ జర్మనీ డెవలప్‌మెంట్ బ్యాంకు సహకారంతో 5 వేల కోట్ల నిధులు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అభివృద్ధిలో భాగంగా

- తరువాయి 2లో..

# ఘనంగా ప్రారంభమైన రాష్ట్ర బీచ్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ -2025

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్, కాకినాడ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సౌజన్యంతో కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ మండలం సూర్యాపేట వద్ద ఉన్న ఎన్టీఆర్ బీచ్‌లో నిర్వహిస్తున్న 12వ అంతర జిల్లాల రాష్ట్ర బీచ్ కబడ్డీ ఛాంపియన్షిప్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో తొలుత జ్యోతి ప్రజ్వలన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 13 ఉమ్మడి జిల్లాల క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా 12వ అంతర జిల్లాల రాష్ట్ర బీచ్ కబడ్డీ ఛాంపియన్షిప్-2025 క్రీడలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రకటన చేశారు. ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవ సందర్భంగా బెలూన్లు ఎగురవేశారు. అనంతరం జిల్లా కలెక్టరు, కమిషనర్, ఎమ్మెల్యే చేతులు మీదుగా క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ 12వ అంతర జిల్లాల రాష్ట్ర బీచ్ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలు కాకినాడ సముద్రతీరంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. తాను కాకినాడ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి రోజుల్లో బీచ్ సందర్శనకు వచ్చినప్పుడు ఈ ప్రదేశం అంతా అపరిశుభ్రంగా ఉండేదన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతో పాటు రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుంచి నిత్యం కాకినాడ సముద్ర తీర ప్రాంతానికి వచ్చే పర్యాటకులకు వస్తూ ఉంటారని, ఈ ప్రాంతాన్ని సుందరంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో గత నాలుగు నెలలుగా శ్రమించి బీచ్‌ను అందంగా తీర్చిదిద్దం జరిగిందన్నారు. రానున్న 3 నెలల్లో సుమారు 2.5 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఈ సముద్ర తీరంలో చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పర్యాటకులకు కనీస అవసరాలైన మరుగుదొడ్లు తాగునీరు, లైట్లు, బెంచీలు వంటివి ఏర్పాటు చేయనున ్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. జిల్లా అధికార యంత్రాంగం ఈ సముద్ర తీర ప్రాంతాన్ని అభివృద్ధికి ఇంతగా పాటుపడుతున్నా.. కొంతమంది ఎప్పటికప్పుడు ఈ ప్రాంతాన్ని అంతటినీ అపరిశుభ్రంగా చేస్తున్నార న్నారు. ఇంత సుందరమైన సముద్ర తీర ప్రాంతాన్ని పాడు చేయకుండా అధికారులకు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. మూడు రోజులపాటు జరిగే ఈ బీచ్ కబడ్డీ పోటీలను ప్రతి ఒక్కరు ఆస్వాదించాలని జిల్లా కలెక్టరు తెలిపారు.కాకినాడ నగరపాల సంస్థ కమిషనర్ మాట్లాడుతూ కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో బీచ్ సుందరీకరణకు కృషి చేయడం జరుగుతుందన్నారు. కూడ ఆధ్వర్యంలో బీచ్ లో ఏర్పాటుచేసిన ఎయిర్ క్రాఫ్ట్ ను కూడా అతి త్వరలోనే సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుం దన్నారు. కాకినాడ సముద్ర తీరప్రాంతంలో ఇటువంటి టోర్నమెంట్లు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించేందుకు కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ పోటీల్లో మంచి ప్రదర్శన చేసిన క్రీడాకారులను మే 15 నుంచి 20 వరకు మచిలీపట్నంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ బీచ్ కబడ్డీ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతు ందన్నారు.కార్యక్రమంలో హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డీఎం అండ్ హెచ్ఓ డా.జె.నరసింహ నాయక్, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బి శ్రీనివాస్ కుమార్, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, డ్వామా పీడీ ఏ.వెంకటలక్ష్మి, కేవీఎస్ఎల్ సీఈవో మురళీధర్, డీఆర్డీఏ పీడీ జే.శ్రీనివాసరావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యకర సమాజం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రాచీన కాలం నుంచి భారతీయ సంప్రదాయంగా వస్తున్న యోగా ద్వారా ఆరోగ్యకర సమాజం సాధించవచ్చునని కాకినాడ ఆదిగురు యోగా పీఠం స్వామి ఆదిగురు సచ్చిదానంద యోగి పేర్కొన్నారు. ఆదిగురు యోగా ట్రస్టు పీఠం నూతన కార్యవర్గ సమావేశం శుక్రవారం పీఠ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలు ఆరోగ్యకరమైన జీవనవిధానం అవలంబించేందుకు యోగా ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు. యోగా పట్ల అవగాహన పెంచేందుకు యోగా పీఠం స్థాపించి కార్యవర్గం ఏర్పాటు చేశామని, పీఠం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.నూతన కార్యవర్గం..వ్యవస్థాపక అధ్యక్షుడుగా ఆదిగురు సచ్చిదానంద యోగి, ఉపాధ్యక్షుడుగా ఎమ్.లక్ష్మీ నారాయణ రావు,ప్రధాన కార్యదర్శిగాడా.డి.మంజీరా, సహ కార్యదర్శిగా అపరాజిత, కోశాధికారిగా వి.వి.నరసింహ మూర్తి, కార్యవర్గ సభ్యులుగా ఇందిర, డా.లక్ష్మీ కాంత్, ఎమ్.వీరబాబు,ఎ. రాంబాబు, సిహెచ్.సంగమేశ్వర రావు, కె.నాగేశ్వరరావు, కె.భాస్కర్. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

# ప్రజాస్వామ్యంలో రౌడీయిజం సరైంది కాదు

మొదటిపేజీ తరువాయి

సత్తి రామకృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి అనపర్తి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొల్లాటి ఇజ్రాయిల్ అనపర్తి గ్రామ పార్టీ కన్వీనర్ మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి,అధికసంఖ్యలోపార్టీశ్రేణులు పాల్గొన్నారు.

రాజధాని పున:నిర్మాణంతో

# బావితరాలకు బంగారు భవిష్యత్

మొదటిపేజీ తరువాయి

రాజధాని నిర్మాణంలో 52 రోడ్ల విస్తరణ పనులు మొదలవడం హర్షించదగ్గ విషయమన్నారు. మాజీ సీఎం జగన్ హయాంలో రాజధానికి కులముద్ర వేసి నిర్వీర్యం చేశారన్నారు. చంద్రబాబు హయాంలో నిర్మించిన అసెంబ్లీ సచివాలయంలో కూర్చుని జగన్ తప్పుడు ప్రచారం చేసేవారన్నారు. ఈరోజు ప్రధాని మోదీ అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం హర్షించదగ్గ విషయమని నవీన్ తెలిపారు. ప్రపంచంలో అత్యున్నత రాజధాని నిర్మించే సత్తా ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని నవీన్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, పైడిపాల సూరిబాబు, బస్వా చిన్నబాబు, సర్పంచులు బుసాల విష్ణుమూర్తి, సర్వసిద్ధి లక్ష్మణరావు, తొట్టిపూడి నాగేశ్వరరావు, ఉప్పలపాటి బుల్లి అబ్బులు, బొదిరెడ్ల సుబ్బారావు, రాయి సాయి, మండపాక అప్పన్న దొర, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు గ్రీస్ దేశంలో ఉపాధి అవకాశాలు

**- ఇన్సులేషన్ టెక్నీషియన్స్, ప్లంబింగ్, నిర్మాణ రంగంలో ఉద్యోగ అవకాశాలు**

**- జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి మురళి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:** నిరుద్యోగ యువతకు గ్రీస్ దేశంలో ఉద్యోగావకాశాలు కల్పించుటకు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఇన్సులేషన్ టెక్నీషియన్స్, ప్లంబింగ్, నిర్మాణ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే విధానంలో ప్లేస్మెంట్ ప్రక్రియ చేపట్టడం జరుగుతోందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.డి.జి. మురళి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. పేర్లు నమోదు కోసం మే10 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలియ చేశారు. ఈ దిగువ పేర్కొన్న ఉద్యోగాలు (పనిచేసే నగరం) కోసం వాటికి సంబంధించి పేర్కొన్న అర్హత కలిగిన అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 1. ఇన్సులేషన్ టెక్నీషియన్ (లారిసా ) కోసం అర్హత ఐ టిఐ ఎలక్ట్రీషియన్ లేదా ప్లంబర్ , అనుభవం: కనీసం 2 సంవత్సరాలు వేతనం 830 యూరోలు (రూ.180,000/-) పని గంటలు: సోమవారం నుంచి శుక్రవారం, రోజుకు 8 గంటలు2. ప్లంబింగ్, సీవేజ్, ఫైర్ ఫైటింగ్ (గ్రీస్): ఐటిఐ ప్లంబర్ అనుభవం: కనీసం 10 సంవత్సరాలు, వేతనం 900 యూరోలు (రూ.187,000/-) పని రోజులు: వారం 6 రోజులు, (రోజుకు 1 గంట ఓవర్ టైమ్ తో) 3. కన్స్ట్రక్షన్ హెల్పర్స్ -నిర్మాణ రంగం కార్మికులు (ఏథెన్స్ గ్రీస్): అర్హత: ప్రత్యేక విద్యార్హత అవసరం లేదు, అనుభవం: కనీసం 5 సంవత్సరాలు , వేతనం 850 యూరోస్ ( రూ.182,000/-) పని రోజులు: వారం 5 రోజులు,40 గంటలు ఉద్యోగ అవకాశాలు పొందిన వారికి కలుగ చేసే ప్రయోజనాలు ఉచిత నివాసం మరియు రవాణా: హెల్త్ ఇన్సూరెన్స్ మరియు సోషియల్ సెక్యూరిటీ అందుబాటులో , గ్రీక్ చట్టం ప్రకారం సెలవులుఈఅవకాశాలను యువత గమనించి, తమ అర్హతలకు అనుగుణంగా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి వి.డి.జి.మురళి కోరారు. మరిన్ని వివరాలు తెలుసు కోవడం కోసం 9988853335, 8712655686, 8790118349, 87901 17279లను కార్యాలయ పనిసమయంలోసంప్రదించాలని సూచించారు.

# చదువు విజ్ఞానానికి మూలం...

# చదువు లేకుంటే సమస్తం శూన్యం

**- మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం**



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** చదువు లేకుంటే జీవితం అంతా శూన్యమేనని, చదువుతోనే విజ్ఞానం సాధ్యమని, కిశోర బాలికలు సమాజంలో జరిగే అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రామచంద్రపురం ఐసిడిఎస్ సీడీపీఓ వరహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన కిశోరి వికాసం-2 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కౌమార దశలో కలిగే మార్పులు, రక్తహీనత, లింగ వివక్ష, బాలల హక్కులు, పోక్సో చట్టాల పట్ల అవగాహన తదితర అన్ని అంశాల్లోనూ కిషోర బాలికలు అవగాహన కలిగి ఉండాలన్నారు. కౌమార దశలో తీసుకున్న నిర్ణయాలతో భవిష్యత్తు, భావితరం ఉజ్వలంగా ఉంటుందని సూచించారు. వీటన్నింటిపై అవగాహన ఉండాలంటే మంచి చదువు ఉండాలని, తద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అన్నారు. సిడిపిఓ వరహాలక్ష్మి మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలికలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకొని, రక్తహీనత లేకుండా, పోషకాహారం తీసుకోవాలన్నారు. భేటీ బచావో- బేటి పడావో అనే నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలిక విద్య, రక్షణను ప్రోత్సహిస్తున్నాయన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాకారానికి కృషి చేసుకోవాలన్నారు. ఉత్తమ విద్యతోనే బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని, కౌమార బాలికలు సాధికారతవైపు పయనించాలని అన్నారు. ప్రభుత్వం మే 2 నుంచి జూన్ 10 వరకు ఈ వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తోందని, వీటి ద్వారా అన్ని అంశాల్లో జ్ఞాన సమపార్జన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ సెక్రెటరీ ఏ నాగూర్, వీఆర్వో బాపూజీ, పలువురు అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

**మంత్రి కందుల దుర్గేష్ చొరవతో నేడు మరో 500 టన్నుల ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు..**

మొదటిపేజీ తరువాయి

ఈమేరకు ఆదేశించారు. త్వరలోనే మిగతా ధాన్యం కొనుగోళ్లు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి కందుల దుర్గేష్ జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో కొనుగోళ్లు మరింత పెరిగే అవకాశం ఉంది. తమది రైతు ప్రభుత్వమని, రైతుల పక్షాన నిలిచేందుకు తాము ఉన్నామని ఈ సందర్భంగా వియత్నాం నుండి మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

# కిమ్స్‌లో ఘనంగా బ్రహ్మోత్సవాలు

మొదటిపేజీ తరువాయి

వాస్తు హోమం మరియు ధ్వజారోహణ కార్యక్రమాలు మరియు ప్రత్యేక అర్చనలు జరిపారు. సాయంత్రం 5గంటలకు పద్మశ్రీ పురస్కార విజేత, పూజ్య గురువులు, అవధాన బ్రహ్మ, ధార్మిక వరేణ్య, ప్రవచన సార్వభౌమ, బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణి శర్మ ఆధ్యాత్మిక ప్రవచనం అందరినీ ఆకట్టుకుంది. తదుపరి మాడుగుల నాగఫణి శర్మకి కె.వి.వి.సత్య నారాయణ రాజు, బదరీ లక్ష్మీ దంపతులు మరియు కె.రవి కిరణ్ వర్మ, శేషపవిత్ర దంపతులు ఘనంగా సన్మానం చేశారు.మూడు రోజుల పాటు జరుగు ఈ బ్రహ్మోత్సవములలో భాగంగా రెండవరోజు అనగా మే నెల 3వ తేదీ శనివారం ఉదయం 5 గంటల నుండి అర్చన, లక్ష్మీ హోమం, నీరాజనం మరియు మంత్రపుష్పం కార్యక్రమాలు జరుగును. తదుపరి 8 గంటలకు స్త్రీలచే సామూహిక కుంకుమ పూజ జరుగును. సాయంతం 5 గంటలకు శ్రీ వెంకటేశ్వరస్వామివారి కళ్యాణ మహోత్సవము మరియు తీర్థ ప్రసాద వితరణ జరుగును. మూడవ రోజు అనగా మే నెల 4వ తేదీ ఆదివారం ఉదయం సుదర్శన హోమము, పూర్ణాహుతి, చక్ర స్నానం తదితర కార్యక్రమాలు జరుగును.

మధ్యాహ్నం 3 గంటలకు స్వామివారి గ్రామోత్సవం జరుగును. సాయంత్రం 5 గంటలకు అర్చన, నీరాజనం, మంత్రపుష్పం మరియు తీర్థ ప్రసాద వితరణ జరుగును. ఈ కార్యక్రమాలకు అందరూ ఆహ్వానితులే అని, అమలాపురం పరిసర ప్రాంతముల భక్త మహాశయులందరూ ఈ బ్రహ్మోత్స వాలలో పాల్గొని, శ్రీ స్వామివారి సేవలో తరించవలసినదిగా కిమ్స్ ఛైర్మన్ కె.వి.వి.సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) తెలియజేసారు.

# 4లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

**- కేంద్ర కార్మిక సంఘాలు**

**- కనీస వేతనం 26వేలు చేయాలని డిమాండ్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కాకినాడ జిల్లాలో జయప్రదం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల సన్నాహక సమావేశం కచేరిపేట సిఐటియు కార్యాలయంలో ఎఐసిసిటియు రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యన్నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి, ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కరోనా సమయంలో చర్చలేకుండా తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను అమలుకై చేస్తున్న తీవ్ర ప్రయత్నాలను అడ్డుకునేందుకు భారతదేశంలోని యావత్ కార్మికవర్గం మే 20వ తేదిన సమ్మె చేయడం ద్వారా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. 13 కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఈ సార్వత్రిక సమ్మె ఏ రంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం ధరలకు అనుగుణంగా 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తుందని తెలిపారు. కార్మిక చట్టాలు బలంగా ఉన్నప్పుకు కూడా కార్మికులకు అరకొరగా మాత్రమే అమలు జరిగేవని, ఇప్పుడు 44 కార్మిక చట్టాలను రద్దుచేసిన తర్వాత భారతీయ కార్మికులు బానిసల కంటే దారుణమైన పరిస్థితుల్లోకి నెట్టబడతారని హెచ్చరించారు. హైర్ & ఫైర్, ఫిక్సిడ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్, అప్రెంటీస్ విధానాల ద్వారా కార్మికుల శ్రమను కార్పొరేట్ యాజమాన్యాలకు దోచి పెట్టేందుకే మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోట్లు తీసుకువచ్చిందని గుర్తు చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే యాజమాన్యాలపై విధించే శిక్షలను తొలగించి, రాజ్యాంగబద్ధంగా పోరాడే కార్మికులపై క్రిమినల్ చర్యలు తీసుకునేలా చట్టాలను మార్పులు చేయడాన్నీ కార్పొరేట్ పెట్టుబడిదారుల లాభాల కోసమేనని విమర్శించారు. పెట్టుబడిదారి ఆర్థిక సంక్షోభాన్ని సామాన్య ప్రజలపై, కార్మికులపై బలవంతంగా రుద్దేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను మే 20 సమ్మెలో కార్మికులు సంఘాలతో నిమిత్తం లేకుండా భారీగా పాల్గొనడం ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మే 3 నుండి 5వ తేదీ లోపు యాజమాన్యాలకు, అధికారులకు సమ్మె నోటీసులు అందించాలని, మే 7వ తేదీన జిల్లా విస్తృత సమ్మె సదస్సును నిర్వహించాలని, మే 12 లోపు అన్ని మండలాల్లో సదస్సులను పూర్తిచేయాలని, కరపత్రాలు ద్వారా, పోస్టర్ల ద్వారా సమ్మె డిమాండ్లపై కార్మికుల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని కార్యాచరణ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఐఎన్టియుసినాయకులు వివి.రమణ, సాయి పాల్గొన్నారు.

# మాజీ మంత్రి విశ్వరూప్‌ను కలిసిన చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి వైఎస్ఆర్సీపి రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా నియమితులైన ఇదే జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు మాజీ మంత్రి పినిపే విశ్వరూప్‌తో మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా వారు ఇరువురు ఒకరి కొకరు అభినందించుకున్నారు. అనంతరం జిల్లాలో ఉన్న సమస్యలపై ఇరువురు కొద్దిసేపు చర్చించుకున్నారు. అంతరం రాబోయే ఎన్నికల్లో పేదల ప్రభుత్వమైనటువంటి వైఎస్ఆర్సీపి నాయకత్వం లోని జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే ఏకైక లక్ష్యంగా ముందు కొనసాగాలని వారు నిర్ణయించుకున్నారు.

# ఈ నెల 6న రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా




**అమలాపురం, మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వికాస సంస్థ మరియు జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ మరియు ఎ1 సేవా సమితి రాజోలు సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 6 వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుండి రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువత ప్రగతి కోసం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు జాబ్ మేళాకు సంబంధించిన కంపెనీల వివరాలతో కూడిన గోడ, కరపత్రాలను ఆయన స్థానిక కలెక్టరేట్లో శుక్రవారం ఆవిష్కరించారు. సుమారు 37 కంపెనీలు పాల్గొని 1,547 ఖాళీలను భర్తీ చేయుటకు ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాల నిర్వహణకై అభ్యర్థులను ఎంపిక చేస్తారని ఆయన తెలిపారు. పెద్ద ఎత్తున నిరుద్యోగులకు గొప్ప అవకాశాన్ని కంపెనీలు కల్పించడం నిరుద్యోగ యువతీ యువకులు అదృష్టంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో వికాస జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ డెస్కు, ఇంటర్వ్యూ గదులు, కంపెనీ బూత్‌లు, వెయిటింగ్ ఏరియాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని ఏర్పాట్లు ఎ1 సేవా సమితి అద్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్ సహకారంతో ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని, రాజోలు శాసనసభ్యుల పర్యవేక్షణలో జరుగుతున్నాయని, రాజోలు పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని, పదవ తరగతి నుండీ పీజీ వరకు విద్యార్హత కలిగిన వారు 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగినవారు అర్హులు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి డి.హరి శేషు, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మన దైనందిన ఆహారంలో విటమిన్-సి లభించే పదార్థాలు పుష్కలంగా తీసుకోవాలి- డా. అడ్డాల

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల సమావేశ మందిరంలో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ప్రపంచ స్కర్వీ దినోత్సవం సంధర్భంగా ఆ వ్యాధి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ స్కర్వీ అనేది విటమిన్–సి లోపం వల్ల వచ్చే ఒక వ్యాధి అని, ఈ వ్యాధి లక్షణాలు అలసట, రక్తస్రావం, పుండ్లు, దంతాలు ఊడిపోవడం, రక్తహీనత ఉంటాయని, చికిత్స చేయకుండా వదిలేస్తే అది ప్రాణాంతకం కావచ్చని అన్నారు. స్కర్వీతో బాధపడుతున్నవారికి సి విటమిన్ మాత్రల ద్వారా లేదా ఇంట్రావీనస్‌గా విటమిన్ సి సప్లిమెంట్లతో చికిత్స చేయవచ్చని అన్నారు. మన శరీరానికి రోజుకు 40 ఎంజి విటమిన్ సి అవసరం అని, శరీరం దానిని నిల్వ చేయలేనందున దీనిని ప్రతిరోజూ మీ ఆహారంలో చేర్చుకోవాలని అన్నారు. స్కర్వీని నివారించడానికి విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలు తినడం చాలా ముఖ్యమని, అవి ఉసిరికాయ, బెల్ పెప్పర్స్, బ్రోకలీ, మిరపకాయలు, జామ, కివిఫ్రూట్ మరియు పార్స్లీ వంటివి విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలని, అలాగే నిమ్మకాయలు, నారింజ, బొప్పాయి మరియు స్ట్రాబెర్రీలలో విటమిన్-సి పుష్కలంగా లభ్యమౌతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సభ్యులు డా. కార్తీక్, డా. శ్రీవల్లి, డా. యేరూష, భవానీ, ప్రజలు పాల్గొన్నారు.



# 'కార్మికుల నేస్తం.. మన మంత్రి సుభాష్ అన్న' ఆడియో సాంగ్ విడుదల

**- సిడి లాంచ్ చేసిన మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పలు విధాలుగా ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నారు. రామచంద్రపురానికి చెందిన ఓ అభిమాని ఐతే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం –మే డే ను పురస్కరించుకొని మంత్రి సుభాష్ యొక్క గొప్పతనాన్ని, సేవాభావాన్ని వర్ణిస్తూ ఒక పాటను రాసి, తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఎంతో అభిమానంతో చేసిన ఆ వీడియో సాంగ్ ప్రస్తుతం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఆ సీడీ ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం సిడి తయారు చేసిన అభిమాని, కూటమి పార్టీ నాయకుల సమక్షంలో శుక్రవారం ఆవిష్కరించారు. "కార్మికుల నేస్తం మన మంత్రి సుభాష్ అన్న.. కర్షకుల దోస్తీ మన మంత్రి సుభాష్ అన్న.. కష్టజీవి శ్రమ విలువ తెలిసినవాడు.. చంద్రబాబు ఆశయాలు.. పవన్ అన్న ఆవేశం.. లోకేష్ అన్న అడుగుజాడలు కలబోసి.. రాష్ట్ర పునర్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న నా కార్మిక సోదరులకు మే డే శుభాకాంక్షలు..." అంటూ సాగిన ఈ పాట ఆద్యాంతం వినసొంపుగా, అర్థవంతంగా ఉంది అంటూ కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంతో పాటు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రచయితను అభినందించారు. రామచంద్రపురం నియోజవర్గంలో ప్రతి కార్మిక సంఘాల్లోనూ ఈ పాట మంచి పాపులర్ అవటం గమనార్హం. మంత్రి సుభాష్ ప్రజలందరితో మమేకమవుతూ.. ఓ కుటుంబ సభ్యుడిగా.. రక్తసంబంధీకుడిలా వ్యవహరిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగిపోతున్నారు. మంత్రి సుభాష్ మానవత్వానికి.. సహాయ గుణానికి.. ప్రేమ, కనికరానికి.. కేరాఫ్ అడ్రస్‌లా మారిపోయారని పలువురు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తుండడం గమనార్హం.


## పెద్దాపురం పురపాలక సంఘం

ఆర్.ఒ.సి. నెం.: 745/2024-ఇ1 తేదీ : 02.05.2025

**ఇంజనీరింగ్ విభాగం**

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు**

పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో సాధారణ నిధులతో 17 పనులను మొత్తం రూ.46,01,171/-లతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరడమైనది.

**8 వర్కుల కొరకు**

బిడ్ డాక్యుమెంట్ లభ్యత (ఆన్‌లైన్) : ది. 03.05.2025 తేదీ సాయంత్రం 5.00 గం.ల నుండి

బిడ్ దాఖలు ముగింపు తేదీ : ది. 09.05.2025 తేదీ సాయంత్రం 5.00 గం.ల వరకు.

**9 వర్కుల కొరకు**

బిడ్ డాక్యుమెంట్ లభ్యత (ఆన్‌లైన్) : ది. 03.05.2025 తేదీ సాయంత్రం 5.00 గం.ల నుండి

బిడ్ దాఖలు ముగింపు తేదీ : ది. 17.05.2025 తేదీ సాయంత్రం 5.00 గం.ల వరకు.

ఇతర వివరములు : www.tender.apeprocurement.gov.in,

Phone No.s : 9849905811, 9849907062

సం./- కె.వి.పద్మావతి
కమిషనర్,
పెద్దాపురం పురపాలక సంఘం

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో రాష్ట్ర స్థాయి యూత్ రెడ్ క్రాస్ శిక్షణాశిబిర ప్రారంభోత్సవం

**- యువత విశాలమైన ఆలోచన దృక్పథం కలిగి ఉండాలి**
**- పి రామచంద్ర రాజు, ఐఆర్‌సిఎస్, రాష్ట్ర శాఖ ట్రెజరర్**




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ మరియు కాకినాడ శాఖ వారిచే యూత్ రెడ్ క్రాస్ రాష్ట్రస్థాయి శిక్షణా శిబిరం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నాలుగు రోజుల రాష్ట్ర స్థాయి సదస్సును ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి)లో ప్రారంభించారు. ఈ నెల 2 నుండి 5 వ తారీఖు వరకు జరగనున్న ఈ సదస్సులో రాష్ట్ర నలుమూలల నుండి యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు విచ్చేశారు. హెన్రీ డ్యూనాంట్ చిత్రపటానికి పూల మాలవేసి, జ్యోతి ప్రజ్వలన మరియు ప్రార్థనాగీతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కాకినాడ ఐ ఆర్ సి యస్ వైస్ చైర్మన్ , ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి మాట్లాడుతూ కాకినాడ రెడ్‌క్రాస్‌సొసైటీ ద్వారా జరుగుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ఈవిధమైనసదస్సులు భావ విని మయానికి దోహదపడతాయని అన్నారు. సదస్సులో జరిగే అంశాలు విద్యార్థులు బాగా నేర్చుకుని సమాజ సేవకు పాటుపడాలని పిలుపు నిచ్చారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ సదస్సులో పాల్గొనే వాలంటీర్లకు కెరీర్ గైడెన్స్ కమ్యూనికేషన్స్ వంటి అంశాలను జోడించామని తద్వారా వ్యక్తిత్వ వికాస అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. గౌరవ అతిథి ఐఆర్‌సిఎస్ రాష్ట్ర శాఖ కోఆర్డినేటర్ బివిఎస్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 21 బ్లడ్ బ్యాంకులు ఉన్నాయని వాటి ద్వారా ప్రజా అవసరాలకు కావలసిన రక్తాన్ని అందిస్తున్నామని, తల సేమియా పిల్లలకు రక్తదానం చేస్తున్నామని అన్నారు. కాకినాడ రెడ్ క్రాస్ సెక్రెటరీ కే శివకుమార్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న ఆదిత్య విద్యాసంస్థల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. సదస్సును సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ కోశాధికారి పి రామచంద్ర రాజు మాట్లాడుతూ యువత సంకుచిత భావాలను విడనాడివిశాల దృక్పథం కలిగి ఉండాలని అన్నారు. 191 దేశాలలో సేవలు అందిస్తూ మూడు నోబెల్ శాంతి అవార్డులను అందుకున్న ఏకైక సంస్థ రెడ్ క్రాస్ సొసైటీ అని అన్నారు. విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని అన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమాన్ని చేపడుతున్నామని దానిలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. సదస్సులో పాల్గొన్న యూత్ రెడ్ క్రాస్ వింగ్ వాలంటీర్లను అభినందించారు. అనంతరం జరిగిన కార్యక్రమాలలో రెడ్ క్రాస్ రెడ్ క్రిసెంట్ పై అవగాహన, ప్రిన్సిపల్స్, రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాలపై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరాసర ప్రసంగించారు. మధ్యాహ్నం కార్యక్రమాలలో జూనియర్ మరియు యూత్ రెడ్ క్రాస్ ఇన కార్యక్రమాలపై డాక్టర్ జిఎన్‌వివిఏబి మహాలక్ష్మి ప్రసంగించారు. అనంతరం కాకినాడలో రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న వివిధ సేవా క్షేత్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెకరుణ,నోడల్ ఆఫీసర్ తేజేశ్వరరావు, కోఆర్డినేటర్లు ఎస్ దుర్గా దేవి, ఎస్ సత్యనారాయణ, ఎస్ మల్లేశ్వరరావు, వి చిరంజీవి, వి నాగరాజు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# అంగన్వాడీల ఆధ్వర్యంలో కిషోరి వికాసం వేసవి సెలవుల కార్యక్రమం

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండల వ్యాప్తంగా ఖండవల్లి, అన్నవరప్పాడు, కడింపాడు, కాకరపర్రు, కానూరు, కాపవరం, నల్లాకులవారిపాలెం, కొత్తపల్లి గ్రామాలలో స్థానిక అంగన్వాడీ సెంటర్లలో మే 2వ తేదీ శుక్రవారం అంగన్వాడిల ఆధ్వర్యంలో కిషోరి వికాసం వేసవి సెలవుల ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కిషోరీ బాలికలకు అవగాహన కార్యక్రమాలు స్థానికంగా అందుబాటులో ఉన్న అతిథుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్‌కి సంబంధించిన ఏఎన్ఎం లు, అంగన్వాడీ టీచర్స్, ఆశవ ర్కర్లు,అంగన్వాడి ఆయాలకు కిషోర బాలికలకు వారి తల్లిదండ్రులకు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తెలియజేసి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ






ఆడపిల్లలను రక్షించాలని లింగ వివక్షత లేకుండా చూడాలని అబ్బాయిలను అమ్మాయిలను ఒకేలా పెంచాలని ఒకేలా చదివించాలని కోరారు. బాల్యవివాహాలను అడ్డుకోవాలని వివాహ వయసు గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ఫోన్ టాపింగులపై ఆడపిల్లలకు అవగాహన కల్పించాలని వారు కోరారు. శారీరక మానసిక రుగ్మతలు గురించి కిషోరి బాలికలకు తల్లిదండ్రులకు విడమర్చి చెప్పాలని అందుకు తగ్గ జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన, ఆడపిల్లల అక్రమ రవాణా వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు, కిషోర బాలికలు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కిషోర్ వికాసం వేసవి శిబిరాలు ప్రారంభం



జగ్గంపేట,మేజర్‌న్యూస్ : ప్రాజెక్టు పరిధిలో కిశోరి వికాసం వేసవి శిబిరాలు మే 02.నుండి జూన్ 10. వరకు గ్రామస్థాయిలో ఏర్పాటు చేయడమైనది. ఈరోజు సమైక్య కార్యాలయం వద్దన సిడిపిఓ ఎం పూర్ణిమ . అధ్యక్షత న జరిగిన కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్‌వివి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య వంతమైన నేనుకౌమార బాలికల సమస్యలు నాపోషన్ అవసరాలు పిల్లల సంరక్షణ అక్రమ రవాణా. పిఒసిఎస్ ఓ చట్టం బాల్య వివాహాల నిషేధ చట్టం ఆత్మ రక్షణ మొదలైన అంశాలపై నెల రోజులు చెప్పడం జరుగుతుంది ఈ వేసవి శిబిరం ద్వారా నేర్చుకున్న అంశాలు మీ భావి జీవితంలో ప్రతిఅడుగులోను నెమరు వేసుకొంటూ ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయండి ఈ ప్రయాణంలో ఎప్పుడు ఎలాంటి అవసరం ఏర్పడిన. మీ నేస్తం 112, ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ లైన్ 1098 కాల్ చేయాలని చెప్పినారు.

డీఎస్పీశ్రీహరిరాజు మాట్లాడుతూ గ్రామస్థాయిలో మహిళా పోలీసులు కీలకపాత్ర వహించి. ఈ వేసవి శిబిరంలో కిశోరి బాలికలకు ట్రైనింగ్ ఇచ్చి చదువు వైపు మొగ్గు చూపేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సిఐ వైర్క్ శ్రీనివాసరావు ,ఎస్ఐ రఘునాదరావు,ఎంపిడిఓ చంద్రశేఖర్ డిసి పి ఒ.వెంకట్రావు మాట్లాడుతూ గ్రామంలో శిబిరాలు ఏర్పాటు చేసినప్పుడు మీటింగ్ లు పెట్టి మినిట్స్ అన్ని డాక్యుమెంటేషన్ చేసి. ఇ, సాధన యాప్ లో అప్లోడ్ చేయాలని, 12 మీటింగ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు జూన్ 04. నుండి 10.వరకు. బాలల గ్రామ సభ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీసులు, ఎఎన్ఎం, ఆశ,అంగన్వాడీ టీచరు,విఒఎలు కిశోరి బాలికలు సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ రికార్డు సాధించిన యోగసాధకులు తేజేశ్వరరావును అభినందించిన డాక్టర్ నాయుడు



కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాల తెలుగు విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ , యోగ సాధకులు టీ తేజేశ్వరరావును ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు అభినందించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సంద ర్భంగా ప్రణవ సంకల్పయోగ సమితి శ్రీ పతంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహా సూర్యవందనం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కార్యక్రమం జరిగింది. 108 సూర్య నమస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తేజేశ్వరరావుకు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రశంసా పత్రాన్ని కాకినాడ కలెక్టర్ షాన్మోహన్ జిల్లా క్రీడా ప్రాంగణంలో అందించారు. ఈ సందర్భంగా తేజేశ్వరరావు మాట్లాడుతూ యోగా గురువు శ్రీ సచ్చిదానంద యోగికి, నేషనల్ యోగా జడ్జి వీవీఎన్ మూర్తి, ఇండియన్ యోగా ఫెడరేషన్ రాష్ట్ర ఇన్చార్జి సత్యప్రియకు ధన్యవాదాలు తెలిపారు. వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రశంస పత్రాన్ని అందుకున్న తేజేశ్వరరావును అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, తదితర అధ్యాపకులు అభినందించారు.

## రెవెన్యూ అంశాలపై సిబ్బందికి శిక్షణలు



**పెద్దాపురం, రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు శుక్రవారం ఆర్డీఓ కె.శ్రీరమణి అధ్యక్షతన నిర్వహించారు. డివిజన్ పరిధిలోని జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, ఏలేశ్వరం మండలాలకు చెందిన తహశీల్దార్లు, డిప్యూటి తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లకు మొదటి విడతగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీరమణి మాట్లా డుతూ వివిధ అంశాలకు సంబంధించి పూర్తిగా శిక్షణ అందించడం ద్వారా రెవెన్యూ విధులు సక్రమంగా జరిగేలా ఈ శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. 3వ తేదిన ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి, తుని, తొండంగి, కోటనందూరు మండలాలకు రెవెన్యూ అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమె వివరించారు. పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, పలువురు తహశీల్దార్లు, డిటిలు సర్వేయర్లు, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆర్డీఓ శ్రీరమణి



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని శుక్రవారం పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి శ్రీ శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకట రమణ, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

# 'సూర్య ఘర్'పై విస్తృత అవగాహన కల్పించండి




**కాకినాడ, మేజర్‌న్యూస్ :** పియం సూర్యఘర్ పథకంపై మండల, గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కల్పించి అత్యంత ప్రయోజనదాయకమైన రూఫ్ టాప్ సోలార్ యూనిట్ల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలని జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధికారులను కోరారు.

శుక్రవారం జడ్పి సమావేశ మందిరంలో తూర్పు గోదావరి జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు జడ్పి చైర్మన్ వేణుగోపాలరావు, ఆయా సంఘాల చైర్మన్‌ల అధ్యక్షతన జరిగాయి. ఈ సమావేశాల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని 4 నూతన జిల్లాలో అమలౌతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతని ఆయా అంశాల స్థాయి సంఘాలు సమీక్షించి, మరింత పటిష్ట, సత్వర అమలుకు అధికారులకు సూచనలు చేసాయి. ఆర్థిక, ప్రణాళిక అంశంపై చర్చలో గ్రామ పంచాయితీలకు రావలసిన స్టాంపుడ్యూటీ, సీనరేజి సర్దుబాటు చెల్లింపులను వెంటనే జరపాలని, పంచాయితీల పరిధిలో జరిగే అన్ని పనులకు తప్పని సరిగా పంచాయితీ తీర్మానాలతోనే నిర్వహించాలని సంఘాల సభ్యులు కోరారు. అలాగే ఇప్పటికే చేసిన పనులకు సత్వరం చెల్లింపులు జరపాలని కోరారు. గ్రామీణాభివృద్ధిపై చర్చలో కొత్తగా పింఛన్ల మంజూరు కోసం వేచి ఉన్న అర్హులైన లబ్దిదారులకు పింఛన్లు మంజూరు చేయాలని, ఇందుకు సంబంధిత వెబ్ సైట్ ను ఓపెన్ చేయాలని సభ్యులు కోరారు. స్త్రీ, శిశు సంక్షేమంపై చర్చలో బాలికల రక్షణ, శారీరక,మానసిక వికాసం లక్ష్యంగా జిల్లాలో శుక్రవారం నుండి నిర్వహిస్తున్న కిశోరి వికాసం సమ్మర్ కాంపేయిన్ కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు మండల, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులను కూడా తప్పని సరిగా భాగస్వాములను చేయాలని సభ్యులు కోరారు. సంక్షేమ శాఖల చర్చలో వివిధ సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా అమలు చేస్తున్న స్వయం ఉపాధి యూనిట్ల కొరకు లబ్దిదారుల ఎంపికలో జడ్పిటిసి సభ్యుల సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖ చర్చలో పిహెచ్సిలలో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేసి వైద్య సేవలకు విఘాతం లేకుండా చూడాలని సభ్యులు కోరారు.

విద్య అంశంపై చర్చలో పదవతరగతి పరీక్షలలో ఉమ్మడి జిల్లా విద్యార్థులు సాధించిన పతితాలను సమీక్షించి, ఈ సంవత్సరం మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కోరారు. విద్యుత్ శాఖ పై చర్చలో పియం సూర్యఘర్ పథకం ద్వారా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అవకాశం ఉన్న ప్రతి కుటుంబం రూఫ్ టాప్ సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకుని ప్రయోజనం పొందేలా అవగాహన కల్పించాలని జడ్‌పి చైర్మన్ వేణుగోపాలరావు అధికారులను కోరారు. జిల్లాలో కాలువ మూసివేత సమయంలోచేపట్టవలసిన నిర్వహణ, మరమ్మత్తుల అవసరాలపై చర్చించేందుకు ఆ శాఖ ఎస్‌ఈ సమావేశానికి రాకపోవడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు.

స్థాయి సంఘాలు చర్చించి సూచించిన అంశాలన్నిటిపై నూతన జిల్లాల అధికారులు సత్వర చర్యలు చేపట్టి, రానున్న సర్వసభ్య సమావేశంలో వాటిని వివరించాలని జడ్‌పి చైర్మన్ కోరారు. ఈ సమావేశంలో జడ్పి వైస్ చైర్ పర్సన్ బుర్రా అనుబాబు, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, డిప్యూటీ సిఈఓ రామ్ గోపాల్, జడ్పిటిసి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల రక్షణ కోసం మే20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల హక్కుల రక్షణ కోసం మే 20వ తేదిన దేశవ్యాప్తంగా కార్మిక వర్గం సార్వత్రిక సమ్మె నిర్వహిస్తుందని, సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి అన్నారు. మేడే సందర్భంగా పెద్దాపురం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మెయిన్‌రోడ్ ఆంజనేయస్వామి గుడి సెంటర్‌లో మేడే బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మిక వర్గం అత్యంత దయనీయ పరిస్థితిలోకి నెట్టబడుతుందని, పనిగంటల పెంపు, వేతనాల కుదింపుతో కార్మికుల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయన్నారు. పని గంటల పోరాటంతో వచ్చిన మేడే జరుపుకుంటున్న తరుణంలో 8 గంటల పనిదినం నిలపుకోవడానికి పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందన్నారు. ఈ సందర్భంగా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండలాధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, గునూరి రమణ, తైనాల శ్రీను, ఎస్తేర్ రాణి, దాడి బేబిలు, ప్రసంగించారు. ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. సిరపురపు శ్రీనివాస్, సిరపురపు బంగార్రాజు, అమృత, నమ్రత, పూజిత, వీరబాబు, యాసలపు సూర్యకళ, నీయాజ్, హాసిని, అఖిల, నిఖిల, రొంగల వీర్రాజు, సత్యనారాయణ, మహాపాతిన రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ





## – నోటిఫికేషన్ విడుదల చేయాలని 'మన్యం బంద్'

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఆదివాసీ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీ స్పెషల్ డి.ఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏజెన్సీ ప్రాంతంలో శుక్రవారం బంద్ నిర్వహించారు. రంపచోడవరంలో దుకాణాలు, వ్యాపార సంస్థలు మూసివేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు 100 శాతం రిజర్వేషన్ నియామక చట్టం ఆర్డినెన్స్ జారీ చేయాలని డిమాండ్ చేస్తూ "ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాలు బంద్ నిర్వహించడం జరిగింది. రంపచోడవరం అంబేద్కర్ సెంటర్ లో జరిగిన మానవహారం కార్యక్రమంలో ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఈ విషయంలో ప్రభుత్వం దిగి వచ్చి వచ్చే వరకు పోరాడాలని వక్తలు ముక్త కంఠంతో పిలుపు నిచ్చారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగాడీఎస్సీ వల్ల ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందని, అరకులో ఎన్నికలసభ,ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జీవోనెంబర్3కు చట్టబద్ధత కల్పిస్తామని ఆదివాసులకు హామీ ఇచ్చారు కానీ మెగా డీఎస్సీలో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు 100 శాతం రిజర్వేషన్ నియామక చట్టం ఆర్డినెన్స్ జారీచేయాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రధాన కేంద్రమైన రంపచోడ వరంలో వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ 3 గంటల సేపు రాస్తారోకో నిర్వహించారు. బంద్ సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈ ఆందోళన కార్యక్రమంలో ఆదివాసీ సంఘలనాయకులు లోతా రామారావు, కంగల శ్రీనివాస్, వెదుళ్ళ లచ్చిరెడ్డి, కురసం ఫకీర్ దొర, కత్తుల ఆది రెడ్డి, మట్ల వాణిశ్రీ, ఈతపల్లి సిరిమల్లె రెడ్డి, తీగల శ్రీనివాస్, కడబాల రాంబాబు, కారం రామన్న దొర, న్యాయవాది మడివి రవి తేజ, కత్తుల రత్నకుమారి, సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు పల్లాల లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## అమరావతి పున:ప్రారంభ సభకు తరలివెళ్లిన నాయకులు



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ రాష్ట్ర రాజధాని అమరావతి పున:ప్రారంభ సభకు ముఖ్య అతిధులుగా భారత ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కానున్న సందర్భంగా పెద్దాపురం నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో నాయకులు ప్రజలు తరలివెళ్లారు. శుక్రవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయం నుండి అమరావతి పున:ప్రారంభ సభకు బయలుదేరి వెళ్లారు. పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి, ఎంపిడిఓ డి.శ్రీలలిత, సామర్లకోట ఎంపిడిఓ కరక హిమ మహేశ్వరి, టిడిపి నాయకులు కొత్తెం కోటి, రేలంగి బుజ్జి, నూనె రామారావు, మొయిళ్ల కృష్ణమూర్తి, జల్దాని బాబీ, ఇఓ & పిఆర్‌డి త్సలికి దొరబాబు, సిబ్బంది రాజుబాబు, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు. దీనిలో భాగంగా పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం నుండి మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో మెప్మా సిఎంఎం జి.భ్రమరాంబ పర్యవేక్షణలో స్థానిక మున్సిపల్ సెంటర్ నుండి మెప్మా సిబ్బంది, తదితరులు వెళ్లారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణ దారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాద ˇశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచ ంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణాలు పరిశీలించిన వీసీ ప్రసన్నశ్రీ



**రాజానగరం,మేజర్‌న్యూస్:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఎగ్జామినేషన్స్ మరియు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ భవనాలను వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ పరిశీలించారు. గురువారం విశ్వవిద్యాలయంలో భవన నిర్మాణాలను పరిశీలించిన వీసీ ఇంజనీర్లకు పలు సూచనలు తెలియజేశారు. భవన నిర్మాణాల నాణ్యతలో ఎక్కడా రాజీ పడొద్దు అన్నారు. యూనివర్సిటీ ఇంజనీర్లు ఎప్పటికప్పుడు నిర్మాణాలను పర్యవేక్షిస్తూ ఉండాలని చెప్పారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ యూనివర్సిటీ ఎగ్జామినేషన్స్ భవనం రూ. 8.25 కోట్లు అంచనా వ్యయంతో నిర్మాణం జరుగుతుందని, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ భవనం రూ. 20.05 కోట్లతో నిర్మాణంలో ఉందని తెలియజేశారు.నన్నయ విశ్వవిద్యాలయంలో భవన నిర్మాణాల కొరత ఉందని ఈ రెండు భవనాలు పూర్తి అయితే సమస్య కొంతవరకు తీరుతుందన్నారు. భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి త్వరగా అప్పగించాలని ఇంజనీర్లకు కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ఏపి ఈఏపి సెట్-2025 ప్రవేశ పరీక్షకు 3,60,119 మంది దరఖాస్తు




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నేతృత్వంలో జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్&ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపి సెట్)-2025 ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షకు ఈనెల 1వ తేదీ గురువారం నాటికి రూ.1000 అపరాధ రుసుంతో దరఖాస్తు చేసుకునేందుకు గడువు ముగిసిందని ఏపిఈఏపి సెట్-2025 ఛైర్మన్ మరియు జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొ.సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ తెలిపారు. ఏపి ఈఏపి సెట్-2025 ప్రవేశ పరీక్షకు గురువారం వరకు 3,60,119 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన వివరించారు. ఇంజనీరింగ్ విభాగానికి 2,78,896 మంది దరఖాస్తు చేసుకోగా, అగ్రికల్చర్ & ఫార్మశీ విభాగానికి 80,313 మంది దరఖాస్తు చేసుకున్నారని, రెండు విభాగాలకు 910మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈఏపి సెట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోని విద్యార్థులు https://cets.apsche.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్థులు రూ.2000 అపరాధ రుసుంతో మే 7వ తేదీ వరకు, రూ.4వేలు అపరాధ రుసుంతో మే 12వ తేదీ వరకు, రూ.10వేలు అపరాధ రుసుంతో మే 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని ఏపి ఈఏపి సెట్-2025 కన్వీనర్ ప్రొ.వి.వి. సుబ్బారావు తెలిపారు. ఏపి ఈఏపి సెట్ పరీక్షలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 46 మరియు హైదరాబాద్‌లోని రెండు రీజనల్ సెంటర్లు మొత్తం 48 రీజనల్ సెంటర్లలో ఆన్‌లైన్ విధానంలో పరీక్షలను నిర్వహించనున్నామన్నారు. విద్యార్థులు తమ దరఖాస్తులో ఏదైనా సమాచారాన్ని తప్పుగా పూరించినట్లయితే వారు ఈఏపి సెట్ హెల్ప్‌లైన్ సెంటర్‌ను సంప్రదిస్తే కేటగిరీ-1కు సంబంధించిన విద్యార్థి పేరు,తండ్రి పేరు, పుట్టిన తేదీ,సంతకం,ఫోటో, ఇంటర్మీడియట్ హాల్‌టికెట్ నెంబర్, స్ట్రీమ్, కమ్యూనిటీ వివరాలనుఈఏపిసెట్ హెల్ప్‌లైన్‌సెంటర్‌లో సవరించడం జరుగుతుందన్నారు. కేటగిరీ-2కు సంబంధించి ఇంటర్మీడియట్ పూర్తిచేసిన సంవత్సరం, మీడియం, విద్యావివరాలు, బ్రిడ్జి కోర్సు హాల్‌టికెట్ నెంబర్, తల్లి పేరు, జెండర్, ఆధార్ & రేషన్ కార్డు వివరాలు, మైనారీ,నాన్ మైనార్టీ వివరాలు, స్థానికత వివరాలలో తప్పులు ఉంటే ఆన్‌లైన్‌లో మార్పు చేసేకునేందుకు మే 6వ తేదీ నుండి మే 8వ తేదీ వరకు విద్యార్థులకు అవకాశం కల్పిస్తామన్నారు. విద్యార్థులు ఎవరైతే ఉర్దూ మాధ్యమాన్ని ఎంచుకుంటారో వారికి కర్నూలు రీజనల్ సెంటర్‌లో మాత్రమే పరీక్షా కేంద్రాన్ని కేటాయించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్‌లను మే 12వ తేదీ నుండి ఏపి ఈఏపి సెట్ వెబ్‌సైట్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 'మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. విద్యార్థులకు ఎటువంటి సందేహాలు ఉన్నా 0884-2359599, 0884-2342499 ఫోన్ నెంబర్ల ద్వారా గాని, helpdeskapeapcet@apsche.org మెయిల్ ఐడి ద్వారా గాని సంప్రదించవచ్చునని కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు.

# గట్టి చే చలివేంద్రం ప్రారంభం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్ 8వ వార్డులో ప్రణతి టెంట్‌హౌస్ కొమ్మన సూర్య ప్రకాశరావు (సురేష్) అధ్యర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని భారతీయ జనతా పార్టీ కాకినాడ అసెంబ్లీ కన్వీనర్, బిజెపి రాష్ట్ర బిల్డింగ్ కమిటీ మెంబర్ ఇంజనీర్ గట్టి సత్యనారాయణ ప్రారంభించారు. గట్టి మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజలు వడదెబ్బల బారిన పడక ండా ఎక్కువగా మంచినీరు తీసుకోవాలని చెబుతూ, ప్రజలకు మజ్జిగను పంపిణీ చేశారు చలివేంద్రాల వల్ల చాలా ప్రయెజనాలు వున్నాయని చెప్పారు. సురేష్ పేదలకు బట్టలు పంపిణీ చేయడం తనకు ఆనందం కలిగించిందని గట్టి అభినందించారు. భాజపా నాయకులే కాకుండా ప్రజల దాహార్తి తీర్చడం కోసం అందరికీ అందుబాటులో ఉండేలాగా ప్రతి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇలాంటి చలివేంద్రాలని అన్నచోట్లా ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో కాకినాడ సిటీ కొండేటి గంగాధర్, నూకరాజు, చిట్టిబాబు మరియు బిజెపి కార్యకర్తలు హాజరైనారు. తొలుత గట్టికి ఆపూర్వస్వాగతం పలికారు.

# పాఠశాల విద్యార్థులకు కథలు చెప్పడంపై శిక్షణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాగ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ వివేకానంద్ పార్కులో గల గాంధీనగర్ శాఖాగ్రంథాలయంలో "వేసవి శిక్షణ తరగతులు " భాగంగా ది.02.5.2025 5వ రోజున గ్రంథాలయాధికారి ములంపాక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కథలు చదవడం, కథలు చెప్పడం మరియు చిత్రలేఖనంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. పాఠశాల విద్యార్థులతో తాతయ్య చెప్పిన నీతి కథలు, రాయలసీమ జానపద హాస్య కథలు, అలాదిన్ అనే పుస్తకములను చదివించడం జరిగింది.

రిసోర్స్ పర్సన్ డ్రాయింగ్ ఉపాధ్యాయులు వి.జయరాం పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు మాట్లాడుతూ వేసవి శిక్షణ తరగతులలో శిక్షణ ఇచ్చే అంశములపై ప్రతివారం పోటీలు నిర్వహిస్తామని, గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు.

# కృష్ణ ప్రకాష్ సేవలు ప్రశంసనీయం - డాక్టర్ శ్రీరామ్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కృష్ణ ప్రకాష్ న్యాయవాద వృత్తిలో గొప్ప వ్యక్తిగా కీర్తించబడ్డమే కాక రోటరీ వంటి సేవ రంగంలోనూ ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమని నయన కంటి హాస్పిటల్ అధినేత డాక్టర్ రావుల శ్రీరామ్ అన్నారు. జన్మదిన శుభ సందర్భంగా డాక్టర్ రావుల శ్రీరామ్ పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులుగా ప్రతిరోజు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రోటరీ డిస్ట్రిక్ట్‌లోనే అంతేకాకుండా రోటరీ వృద్ధాశ్రమ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించి అనేక సదుపాయాలను కల్పనలో ప్రత్యేక చొరవ తీసుకున్నారని అన్నారు. సిఎస్ఆర్ నిధుల సమీకరణలో కృష్ణ ప్రకాష్ చూపిన చొరవ నేడు కొత్త సేవల ఆవిష్కరణకు దోహదపడిందని శ్రీరామ గుర్తు చేశారు. లిఫ్ట్ ఏర్పాటు చేయడంతో పాటు బ్లడ్ బ్యాంకు అత్యధిక సదుపాయాలతో కూడిన మెడికల్ వ్యాన్ ఏర్పాటుచేసి రోటరీ పట్ల ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని డాక్టర్ శ్రీరామ ప్రశంసించారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్‌లో ఉన్న ప్రతి ఒక్కరు సేవా భావము కలిగిన వ్యక్తులే కావడం గొప్ప విషయమని, ఇన్నోదయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పరిపాలన విభాగ ప్రతినిధి వడ్డాది ఆదిత్య మాట్లాడుతూ న్యాయవాద వృత్తితో పాటు రోటరీ సేవకు అధిక ప్రాధాన్యత కృష్ణ ప్రకాష్ కల్పించడం వల్ల ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. వృత్తిలో ఉన్న పరిచయాలను సమాజ సేవకు వినియోగించడం వల్ల బహుళ ప్రయోజనాలు అందించడానికి సులభతరం అయిందని వడ్డాది ఆదిత్య ప్రశంసించారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ పూర్వాధ్యక్షులు బోయిన అజయ్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్బులో అన్ని రంగాలకు చెందిన ప్రముఖులు సభ్యులుగా ఉండడం వల్ల సమాజానికి సేవా కార్యక్రమాలు అందించేందుకు ఎంతో వీలు కలుగుతుందని గుర్తు చేసుకున్నారు. విద్యా వైద్య ఆరోగ్య సేవా రంగాలలో కృష్ణ ప్రకాష్ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి అందరిని మెప్పించిన వ్యక్తిగా ప్రశంసించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తుల గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించిన వెంకన్న ఆలయం




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి పుణ్యక్షేత్రం శుక్రవారం భక్తుల గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించింది. ఈ సందర్భంగా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఏడు వారాలు స్వామివారి దర్శనం చేసుకుని అష్టోత్తర పూజలు కళ్యాణ కార్యక్రమాల్లో వేలాది మంది భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే గత నెల 28న ప్రారంభమైన రామానుజ ఆల్వార్ తిరు నక్షత్ర ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా ద్రవిడ వేద పారాయణం, పల్లకి ఉత్సవం, బాల భోగం, నివేదన, పవళింపు సేవ తదితర కార్యక్రమాలు అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. శనివారం భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, తాసిల్దార్ రాజేశ్వరరావు, ఎస్ఐ ఎస్.రాము, వైద్యాధికారి హైమశ్రీలు పర్యవేక్షించారు.

## వెంకన్నకు 14.5 కేజీల దీపం కుందెలు బహూకరణ



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామివారికి శుక్రవారం అమలాపురంకు చెందిన కరాటం సూరిబాబు, భామమణి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు 14.5 కేజీల ఇత్తడి దీపం కుందెలను విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రజల కోరిక అమరావతి నిర్మాణం




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి పునః ప్రారంభోత్సవ నిర్మాణ పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతులమీదుగా ప్రారంభించడం ఆంధ్ర రాష్ట్ర చరిత్రకు ఒక మేలిమి మలుపు కానుందని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులు వనమాడి మోహన్ వర్మ పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ నగరం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, మోహన్ వర్మ కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంగణం నందు బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరావతి పునర్మాణ పనులకు, 49 వేలకోట్లతో చేపట్టు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభించడం శుభదాయకమని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అమరావతి అనే రాజధాని ఉందని ప్రతి ఆంధ్రుడు గర్వంగా తలెత్తుకునేలా ముఖ్యమంత్రి, విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని, గత పాలకులు రాజధాని నిర్మాణ పనులకు అడుగడుగునా అడ్డంకులు ఎదురైనా చివరకు అమరావతి ప్రాంత ప్రజలు విజేతలుగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రమేష్, పెనుపోతు రాము, ఎరుపెల్లి రాము, పినపోతు జీవరత్నం, సీకోటి అప్పలకొండ, పొంగా బుజ్జి, మూగు రాజు, అంబటి చిన్న, గొరుసు దుర్గారావు, చొడుపిల్లి సతీష్, చింతపల్లి తాతారావు, కోడూరు కుమార స్వామి, లూటుకుర్తి మోహన్, అమలకంటి బలరాం, పాలిక నాని, సంఘాని నాగూర్, గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, ఓలేటి పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అభివృద్ధికి ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద లబ్ధిదారులను గుర్తించాలి

**– మత్స్యకారులకు ఆర్థిక చేయూత లబ్ధి దారుల గుర్తింపు కోసం జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు**

**– జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి చేయూత నివ్వడం కోసం ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద లబ్ధిదారులను గుర్తించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు అన్నారు. జిల్లా కలెక్టరేట్ దృశ్య మాధ్యమ సమావేశ మందిరంలో సమన్వయ శాఖల అధికారులతో పీఎం మత్స్య సంపద యోజన పథకం, ఇతర పథకాలు అమలు చేయడం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకానికి సంబంధించి జిల్లా స్థాయిలో కమిటీ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు.జిల్లా కమిటీలో చైర్ పర్సన్ గా జిల్లా కలెక్టర్, మెంబర్ సెక్రటరీగా జిల్లా మత్స్య శాఖ అధికారి, మెంబర్లుగా డ్వామా, డి ఆర్ డి ఎ, భూగర్భ జలాలు, లీడ్ బ్యాంకు జిల్లా అధికారులు ఉంటారని తెలిపారు. జిల్లాలో ఉన్న మత్స్య కారులకు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకు జిల్లాలోని అన్ని మండలాల్లో లబ్ధిదారులను గుర్తించాల్సి ఉందన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో మత్స్యకారుల ఆదాయాన్ని పెంచడం, మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయడం, మత్స్య ఉత్పత్తిని పెంచడం కోసం సమర్థవంత మైన పనితీరు, కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. అందుకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి, అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు.మత్స్యకారులకు సంబంధించి వివిధ ప్రభుత్వ పథకాలతో కూడిన అర్హత కలిగిన లబ్ధిదారులు ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు కార్యాచరణను మార్గదర్శకాలను అనుసరించాల్సి ఉంటుందన్నారు. చిన్న నీటి పారుదల (మైనర్ ఇరిగేషన్) చెరువుల్లో చేప పిల్లల విడుదల, రీ సర్కులేటర్ ఆక్వా కల్చర్ సిస్టమ్స్, బయోపిక్ యూనిట్లు, మోటార్ సైకిల్ విత్ ఐస్ బాక్సులు, సైకిల్ విత్ ఐస్ బాక్సులు, లైవ్ ఫిష్ వెల్డింగ్ యూనిట్లు, పెద్ద రొయ్య చేప మేత తయారీ యూనిట్లు, మత్స్యకారులకు పడవలు,వలలు పథకాలకు అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించాలని తెలిపారు. మత్స్యరంగం యొక్క పర్యావరణపరంగా ఆరోగ్యకరమైన, ఆర్థికంగా లాభదాయకమైన మరియు సామాజికంగా సమ్మి ళితమైన అభివృద్ధిని సాధించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకమన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జెడి, ఎన్. నిర్మలా కుమారి, మత్స్య శాఖ ఏడి, షేక్ దిల్ సాద్, గ్రౌండ్ వాటర్ డిడి, జి రాధాకృష్ణ, డ్వామా పిడి ఎమ్ . నాగమల్లేశ్వరరావు, ఎల్డిఎం డివి ప్రసాద్, డి ఆర్ డి ఏ పి డి, ఎన్. మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# వనదుర్గాదేవి ఆలయాన్ని దర్శించుకున్న జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్

**కిర్లంపూడి,మేజర్‌న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడిలో కిర్లంపూడి నుండిరాజుపాలెం వెళ్లే రహదారి పక్కన వెలసిన వనదుర్గాదేవి ఆలయాన్ని జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ రమేష్ కి సాదర స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం వేద పండితులు తీర్థ ప్రసాదాలను రమేష్‌కి అందించడం జరిగింది. అనంతరం గున్నూరు సందీప్ తన పెళ్లి మొక్కు తీర్చుకుని ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో రమేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మాదారపు వీరబాబు, గంధం ప్రభాకర్,పెంటకోట శ్రీరాములు, గణేశుల నాగబాబు, కాకలేటి కోటేశ్వరరావు,చిక్కాల కల్కి భగవాన్,కాయల మణికంఠ, గుంటముక్కల చిన్న, కొలమూరి బుజ్జి, పొన్నగంటి వీరబాబు, పాలెం బాబీ ఇతరులు పాల్గొన్నారు.





# పేకాట శిబిరంపై పోలీసులు దాడి

## – ఐదుగురు అరెస్ట్

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** మండలంలోని నార్కెడు మిల్లి పాలెం గ్రామ శివారున పేకాట ఆడుతున్నారని సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న అయిదుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి 22,500 రూపాయల స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్.రాము తెలిపారు.

# విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక పీఠంలో తాత్త్విక బాల వికాస్




**పిఠాపురం, మేజర్‌న్యూస్ :** ఉమర్ ఆలీషా శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠంలో తాత్త్విక బాల వికాస్ కార్యక్రమం నిర్వహించారు. మనలో ఉన్న ఆనందాన్ని అన్వేషణ కొరకు ఇంద్రియాల ద్వారా తెలుసుకోండి అని కృష్ణానంద అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాత్త్విక బాల వికాస్ వేసవి శిక్షణా శిబిరాన్ని ఉమర్ అలీషా పబ్లిక్ స్కూల్ కరెస్పాండంట్ హుస్సేన్ షా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉన్నతమైన భారతీయ సంస్కృతిలో తల్లి మొదటి గురువు, విద్య నేర్పే ఆచార్యుడు రెండవ గురువని, కావున వారిని గౌరవించాలి అని హుస్సేన్ షా అన్నారు. తాత్త్విక బాల వికాస్ ప్రధాన కన్వీనర్ ఏబీవీ సత్యనారాయణ మాట్లాడుతూ... మే 2 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు వివిధ రంగాల్లో నిష్ణాతులైన పండితులు ఈ 8 రోజులు పిల్లలకు శిక్షణ ఇస్తారని తెలిపారు. క్రమశిక్షణతో వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొని మీ నైపుణ్యాలను పెంపొందించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ అద్వైత ఆశ్రమం వేదాంత ఆచార్య స్వామి శ్రీ కృష్ణానంద ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శ్రీ కృష్ణానంద మాట్లాడుతూ... మీరందరూ అనంతమైన విద్యానిధికి వారసులని అన్నారు. పుట్టినది మొదలు చనిపోయే వరకూ నేర్చుకొనేవాడే యదార్థమైన నిత్య విద్యార్థి అని అన్నారు. పీఠాధిపతి డా. ఉమర్ అలీషా అంతర్జాలం ద్వారా అనుగ్రహ భాషణ, సుభాశీస్సులు ప్రసాదించారు. ఆహ్లాదకరమైన, దివ్య శక్తి గల మన నూతన ఆశ్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో పిల్లలు చదువులో రాణించుటయే కాక, నైపుణ్యాలను పెంపొందించుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆశీర్వాదం చేశారు. ఈ కార్యక్రమంలో యోగ భారత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జ్యోతుల నాగేశ్వరరావు, యోగా విశిష్టత, అష్టాంగ యోగం ప్రాముఖ్యత, ధ్యానం ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ రైటింగ్ ట్రైనర్ కెవీఎస్ఎస్ ప్రసాద్ , పీఠం కన్వీనర్ పేరూరు సూరిబాబు, సెంట్రల్ కమిటీ సభ్యులు ఎస్టీవీ ప్రసాద వర్మ ప్రసంగించారు. గీతావధాని యర్రంశెట్టి ఉమా మహేశ్వర రావు సమన్వయ కర్త గా వ్యవహరించి,వందన సమర్పణ చేశారు.

# పోలవరం నిర్వాసితులకు భూసేకరణ



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** పోలవరం నిర్వాసితుల కొరకు మండలంలో భూసేకరణ చేస్తున్నట్లు రాజవొమ్మంగి తహసీల్దార్ అల్లు సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం పోలవరం ఇరిగేషన్ స్పెషల్ కలెక్టర్ నాగమణి, విఆర్.పురం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో రాజఒమ్మంగి, దూసరపాము, తంటికొండ, జడ్డంగిగ్రామాలలో సుమారు 600 ఎకరాలు భూమి పరిశీలించినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చెల్లయమ్మ, విఆర్వోలు నానాజీ, శ్రీను, సర్వేర్లు ఉన్నారు.

# అమరావతి పునర్నిర్మాణ వేడుకకు తరలివెళ్లిన పెరవలి మండల నాయకులు



**పెరవలి, మేజర్ న్యూస్ :** మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా మే రెండవ తేదీ జరుగుతున్న అమరావతి పునర్నిర్మాణ వేడుకకు తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు కందుల దుర్గేష్ మరియు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బూరుపల్లి శేషారావు ఆధ్వర్యంలో పెరవలి మండలానికి చెందిన కూటమి నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. మీ రెండో తేదీ శుక్రవారం పెరవలి అభయాంజనేయ స్వామి సెంటర్ నుండి బయలుదేరిన బస్సులను జెండా ఊపి ప్రారంభించిన మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సలాది కృష్ణమూర్తి, మండల తెలుగుదేశం జనసేన పార్టీల అధ్యక్షులు అతికాల వెంకట రామకృష్ణమ్మ (శ్రీను), పిప్పర రవికుమార్. ఈ కార్యక్రమంలో పెరవలి మండలానికి చెందిన వివిధ గ్రామాల నాయకులు మండల అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల బంద్ ప్రశాంతం



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి మండలంలో ఆదివాసీలు బంద్ శుక్రవారం ప్రశాంతంగా జరిగింది. ప్రభుత్వం ప్రకటించిన మెగా డి ఏస్ సి ని నిరశిస్తూ రాష్ట్ర షెడ్యూల్ ప్రాంతంలో మే 2న తలపెట్టిన బంద్ రాజ వొమ్మంగి ఆదివాసీ జేఏ సి కమిటీ ఆధ్వర్యంలో రాజ వొమ్మంగి, జడ్డంగి గ్రామాల్లో జాతీయ రహదారిపై నిరసన తెలిపి బైఠాయించారు. జై ఆదివాసీ జై జై ఆదివాసీ అంటూ నినదించారు. ఏజెన్సీ లో నూరుశాతం ఉద్యోగాలు గిరిజనులతోనేబర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ డి ఎస్ సి ని ప్రకటించక పోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.వ్యాపారస్తులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి మద్దతు తెలిపారు. ప్రైవేట్ వాహనాలు తిరగలేదు. ఏలేశ్వరం డిపో నుండి ఆర్టీసీ బస్‌లు నిలిపివేసి సాయంత్రం నడిపారు. సిఐఎన్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ఎస్ ఐ నరసింహమూర్తి, చినబాబుల నేతృత్వంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు విధులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు వంతు బాలకృష్ణ, తాముసూరిబాబు, గంపానాగరాజు, వజ్రపు అప్పారావు, సింగిరెడ్డి అచ్చారావు, జగన్నాథం,ఎంపీపీ గోమువెంకటలక్ష్మీ, జడ్పీటీసీ వదుగుల జ్యోతి, సర్పంచులు మురళీకృష్ణలు ప్రసంగించారు. నాగేశ్వరావు, చంద్రుడు, తదితరులు పాల్గొన్నారు. పి. రామరాజు,ఎస్ బి ఐ హెచ్ సిదుర్గారావు తదితరులువున్నారు.

# పర్యాటక రంగ అభివృద్ధికి సహకరించండి



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ జిల్లాలో సుమారు 93 కిలోమీటర్ల పొడవునా సముద్రపు తీరం సుప్రసిద్ధ దేవాలయాలు ఉన్నాయని, తద్వారా దేవాలయ, బీచ్,పర్యాటక రంగ అభివృద్ధి చేసి నిర్వహణకై వివిధ రిసార్ట్స్, హెూటల్, రెస్టారెంట్ పెట్టుబడిదారుల ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు కాకినాడకు చెందిన అగామి ఫుడ్స్ హైదరాబాద్‌కు చెందినవి హెూటల్స్ రిసార్ట్స్, హైదరాబాదుకు చెందిన ఏఆర్‌ఆర్‌బిఐ గ్రూప్ పెట్టుబడుదారుల ప్రతినిధులను ఆహ్వానించి జిల్లాలో ఉన్న టూరిజం అవకాశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాటూరిజంఅధికారి వెంకటాచలం అవగాహనను పెంపొం దించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటకాన్ని అభివృద్ధికి ఏజెన్సీలు ముందుకు వస్తే అన్ని విధాలా సహకరించి ప్రణాళికా యుతంగా ఆలయ, బీచ్ సర్క్యూట్ పర్యాటకాన్ని ప్రోత్సహించనున్నట్లు వెల్లడించారు. ప్రతిపాదిత సర్క్యూట్లో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాల గురించి ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. జిల్లాలో స్వదేశీ దర్శన్ స్కీములో వైనతేయి నదికి దగ్గరగా పాసర్లపూడి, ఆదుర్రు (బౌద్ధ స్తూపం) సముద్ర ముఖద్వారం వద్ద అన్ని విధాలుగా అభివృద్ధికి రిసార్ట్స్, రెస్టా రెంట్లు, బోటింగ్ వంటి అవకాశాలు బ్యాక్ వాటర్‌తో ఉన్నాయని తెలిపారు. ఎస్.యానాం బీచ్ సముద్ర తీరం రిసార్ట్స్, వాటర్ స్పోర్ట్స్ వంటి అవకాశాల విస్తరణకు మూడు ఎకరాలు విస్తీర్ణంలో భూములు ఉన్నాయన్నారు. అదేవిధంగా కోటిపల్లి గోదావరి తీరంలో ఇప్పటికే నిర్మించిన రిసార్ట్స్ ఉన్నాయని, వాటిని పూర్తిగా వినియోగంలో తెచ్చేందుకు అవకాశాలు అపారంగా ఉన్నాయన్నారు. ఆదిశగా ప్రతి నిధులు సాధ్యసా ధ్యాలపై అధ్యయనం చేసి అభివృద్ధికి యోచన చేయాలని సూచించారు. అదే విధంగా ద్రాక్షారామం భీమే శ్వర స్వామి ఆలయం, కోటిపల్లిసోమేశ్వరస్వామి ఆలయం,అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామి,ర్యాలీజగన్మోహన్‌స్వామి, వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి వంటి మేజర్ దేవాలయాలు, 20 మరియు 17 బీచ్ లను సందర్శించేలా ఆలయ, బీచ్ సర్క్యూట్ టూరిజంకు అద్భుతమైన అవకాశాలు జిల్లాలో ఉన్నాయన్నారు. ఇప్పటికే జిల్లాలోదిండి రిసార్ట్స్ దిగ్విజయంగా నడుస్తోంద న్నారు.ఆత్రేయపురం మండలంపేరవరంగ్రామంలో పిచ్చుక లంక ద్వీపం, చింతలమోరి బీచ్ లొల్లలాకులు వంటి ప్రక్రియ రమణీ యత ఆహ్లాదకరంగా ఉండే సందర్శించాల్సిన అరుదైన ప్రాంతాలు జిల్లాలో ఎక్కువగా ఉన్నాయన్నారు. తీర ప్రాంతం వెంబడి టీవీ సీరియల్స్ సినీ పరిశ్రమ చిత్రీకరణ జరుగుతుందని, వారికి ట్రెడిషనల్ గా రిసార్ట్స్, హెూటల్స్, స్టే హెూమ్స్ నిర్మిస్తే మరింత అభివృద్ధి చెం దేందుకు అవకాశాలు వస్తాయన్నారు. ఈ ప్రాంతాలన్నీ పర్యావరణ హితంగా కోస్టల్ రీజియన్ జోన్ పరిధికి లోబడి ఉన్నాయని ఆయన స్పష్టం చేశారుఈపర్యటనలు సాధా రణంగా ఇతివృత్తంతో ఈ సర్క్యూట్లలో పర్యాటకులకు పర్యాటక స్థలాల గురించి ఆ ప్రాంతం యొక్క సంస్కృతి గురించి మరింత సమాచారం అందించడానికి సహాయ పడతాయ న్నారు. ఈ సర్క్యూట్లు గ్రామీణ ప్రాంతాల సంస్కృతిని, వివిధ ఆకర్షణలను ఒకే ప్రయాణంలో చూడటానికి సహాయపడు తుందన్నారు. ప్రభుత్వం తరపున ఇన్వెస్టర్లకు మెరుగైన రాయితీలు కల్పిస్తామన్నారు. టెంపుల్, అడ్వెంచర్, ఎకో, వెల్ నెస్, హెరిటేజ్, రిలీ జియన్, సీప్లేన్ పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా పెట్టుబడి పెట్టేందుకు వచ్చే పెట్టుబ డిదారులకు పెద్ద ఎత్తున మెరుగైన రాయితీలతో ప్రోత్సహించడం జరుగు తుందన్నారు. ప్రభుత్వంతరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు.పర్యాటక రంగంలో విస్తృతమైన అవకాశాలు, వనరులు ఉన్నాయని, వివిధ రకాలుగా పెట్టుబడులు పెట్టేందుకు, ఔత్సాహికులైన ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామన్నారు.పర్యాటకులను ఆకర్షించేలా సహజ, సాంస్కృతిక వారసత్వాన్ని అందిస్తూ ప్రకృతి రమణీయంగా ఆహ్లాదంగా ఎక్కువ రోజులు గడిపేలా మెరుగైన సేవలు, మౌలిక వసతులకు పెద్దపీట వేసేందుకు నూతనంగా ఏర్పడిన కోనసీమ జిల్లాలో కృషి జరగాల్సి ఉందన్నారు. పెట్టుబడి దారులు ముగ్గురు ప్రతినిధులు సమావేశం అనంతరం బీచ్, ఆలయాల సందర్శనకు పర్యాటక రంగ అధికారులతో కలిసి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక ప్రాంతీయ సంచాలకులు సి.హెచ్.పవన్ కుమార్, అగామి ఫుడ్ కంపెనీ ప్రతినిధి ఎస్.మూర్తి చిత్తూరీ, ఆర్.వి.గ్రూపు ప్రతినిధి సతీష్ వెంకటరమణ, వీ రిసార్ట్స్ హెూటల్స్ ఎండి సంపత్, జనరల్ మేనేజర్ చంద్ర ప్రకాష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని కళ్యాణ మహెూత్సవానికి ఏర్పాట్లు చేయండి



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** ఈ నెల 08న జరిగే అన్నవరం సత్యనారాయణ స్వామి కళ్యాణ మహెూత్సవానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శంఖవరం మండలం అన్నవరం సత్య నారాయణస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవ స్థానం ఈవో వి.సుబ్బారావు, వేద పండితులు జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రధాన ఆలయం, యంత్రాల యం లోని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యదేవుని కళ్యాణ మహెూత్సవానికి సక్రమంగా నిర్వహి ంచేం దుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండ చూడాలన్నారు. స్వామివారి కళ్యాణం, రథోత్సవం వంటి కార్యక్రమాల నేపథ్యంలో భక్తులు రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.రామ కృష్ణ, వి.నూకరత్నం,శంఖవరం తహసీల్దార్ ఎ.తాతారావు, ఎంపీడీవో ఎస్-ఎస్.శర్మ, దేవస్థానం ఏఈలు, సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఈఈ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు ప్రారంభమైన శిక్షణా తరగతులు

– ప్రతిరోజూ ఉదయం 8 గం నుండి 10.30 వరకు 30 రోజులు శిక్షణ

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో 10వ తరగతిలో ప్రవేశించిన విద్యార్థులకు వేసవి సెలవుల్లో 30 రోజులపాటు నిర్వహించే శిక్షణా తరగతులు శుక్రవారం ఉదయం కాకినాడ కచేరిపేట యుటిఎఫ్ హెూంలో ప్రారంభించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి. రవి చక్రవర్తి ఈ క్లాసులను ప్రారంభించారు. 10వ తరగతిలో ప్రవేశించిన విద్యార్థులు పాఠశాల తెరిచిన వెంటనే ఉత్సాహంతో క్లాసులకు హాజరుకావడానికి ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడతాయన్నారు. వేసవి సెలవులను విద్యార్థులు అకడమిక్ పరంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ మాట్లాడుతూ వివిధ సబ్జెక్టుల్లో నిపుణులైన ఉపాధ్యాయులు ఈ తరగతుల్లో బోధిస్తారని తెలిపారు. కాకినాడ నగర పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెవివి నగేష్, జిల్లా కార్యదర్శులు ఐ.ప్రసాదరావు, ఆర్.జయప్రకాష్,



కె.పెద్దిరాజు, పి.గిరిధర్, ఎన్.గోవిందరాజులు, నగర అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్. వరహాలు బాబు, బి.రవి శ్రీనివాస్, వి.మహేష్, ఎం. కృష్ణమూర్తి, టి.విశ్వేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్ వర్మ, ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు అమృత, విద్య లతో పాటు పలువురు పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ నెల 31 వరకు ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుండి 10.30 గంటల వరకు జరుగుతాయని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా శంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం





**అన్నవరం, మేజర్ న్యూస్ :** గ్రామంలో గోడేవారితోటలో ఉన్న శ్రీ గురు దత్తాత్రేయస్వామివారి దేవాలయంలో శంకర జయంతి సందర్భంగా ఆదిశంకరాచార్యులవారి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాశన, రక్షాబంధనం, మంటపారాధన, మూల మంత్ర హెూమం నిర్వహించి అనంతరం వేద మంత్రాలు, మంత్రోచ్చారణలు నడుమ శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యులవారి విగ్రహానికి గోక్షీరం, సుగంధభరిత పుష్పాలు, సుగంధోదకంతో అధివాసములు నిర్వహించి, ఉదయం 9.57 నిమిషములకు కళాన్యాసం గావించి ప్రాణప్రతిష్ఠ చేశారు. అనంతరం షోడశోపచార పూజలు చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి హెూమ పూర్ణాహుతి గావించారు. ఈ ప్రతిష్ఠా కార్యక్రమం శ్రీ సత్యదత్త వైదిక సమాఖ్య అధ్యక్షులు మహేంద్రవాడ జగదీష్ శర్మ, మహేంద్రవాడ భాస్కర్, భమిడిపాటి రామకృష్ణ శర్మ, వారణాశి సుబ్రహ్మణ్యం శర్మ తదితరులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆదిశంకరాచార్యుల వారిని దర్శించి స్వామివారి అనుగ్రహాన్ని పొందారు.

## అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి భారీగా తరలివెళ్లిన జన సందోహం





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రాజధాని అమరావతి అభివృద్ధి పనుల పునఃప్రారంభం మరియు ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు నియోజకవర్గం నలుమూలల నుండి భారీ జన సందోహం బయలుదేరి వెళ్లారు. కొత్తపేట, ఆలమూరు, ఆత్రేయపురం మండలాల నుండి రావుల పాలెం చేరుకుని ఇక్కడ నుండి అన్ని మండలాల ప్రజలు సుమారు 10 బస్సులు, 40 కారులతో భారీగా తరలివెళ్లడం జరిగింది.

## సిహెచ్ఓ (ఎంఎల్‌హెచ్‌పి)ల సమస్యలు పరిష్కరించాలి - సిఐటియు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** నేషనల్ హెల్త్ మిషన్‌లో గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న సిహెచ్ఓ (ఎంఎల్‌హెచ్‌పి) సమ్మెకు సిఐటియు కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వ శేషాబాబ్జి, చెక్కల రాజ్ కుమార్ సంపూర్ణ మద్దతు తెలియజేసారు. కలక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరానికి విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారి సంఘాల ప్రతినిధులతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌హెచ్‌ఎం లోని క్యాడర్లకు ఎంటిఎస్ అమలు చెయ్యకుండా వివక్ష చూపుతున్నదని, 2022 వరకు రాష్ట్ర ప్రభుత్వ శాఖలలోని కాంట్రాక్ట్ ఉద్యోగులతో సమానంగా ఎన్‌హెచ్‌ఎంలోని అన్ని క్యాడర్లకు ఎంటిఎస్ ఇచ్చేవారని, గత 15 ఏళ్ళుగా అమల్కెన ఈ విధానానికి గత ప్రభుత్వం తూట్లు పొడిచిందన్నారు.

దీని వలన ఎన్‌హెచ్‌ఎంలోని అన్ని క్యాడర్ల ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం హ్యూమన్ రిసోర్స్ పాలసీ అమలు చెయ్యాలని, ఎంఎల్‌హెచ్‌పిలు వేతన పెంపు, హెచ్‌ఆర్ పాలసీ, ఇన్సెంటీవ్ బకాయిల చెల్లింపు తదితర డిమాండ్ల పరిష్కారం కొరకు సమ్మె నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వలనే వారి సమ్మె అనివార్యమైంది. కనుక రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎంఎల్‌హెచ్‌పి ల సంఘాల ప్రతినిధులందరితో చర్చించి సమస్యలను వెంటనే పరిష్కరించమని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.